# అక్షర వేదం

RNI NO : TEL TEL2023/46567

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



## విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 122 పేజీలు - 06 వెల - 02/- బుధవారం 26 మార్చి 2025




## జూలైలో జడ్పిటిసి, ఎంపిటిసి
# స్థానిక ఎన్నికలు ...!?

- సీఎంకు బొకే అందజేస్తున్న నాబార్డు ఛైర్మన్
- ముందుగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎలక్షన్స్
- ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్..
- నిర్వహణపై రాష్ట్ర సర్కార్ సమాలోచనలు
- పార్టీ నేతలకు అధినాయకత్వం సంకేతాలు
- ఏర్పాట్లు చేస్తున్న నాయకులు
- అప్పటి వరకు బీసీ రిజర్వేషన్లపై స్పష్టత

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి25:** తెలంగాణ రాష్ట్రంలో జడ్పిటిసి ఎంపీటీసీల తోపాటు గ్రామ సర్పంచ్ల ఎన్నికల నిర్వహణ తేదీలపై మరోసారి ప్రచారం మొదలైంది. ఇన్నాళ్లు బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణను పూర్తి చేయాలనే లక్ష్యంతో స్థానిక సంస్థల ఎన్నిక లను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఈ రెండింటికీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చట్టబ ద్ధత కల్పించింది. అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీ కరణ బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించారు. త్వరలోనే గవర్నర్ సంతకం చేశాక గెజిట్ విడుదల చేయనంది . రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థల పాలకవ ర్గాల గడువు ఇప్పటికే ముగిసింది. మరికొన్ని నెలల్లోనే హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల సమయం కూడా దగ్గర పడుతుంది. అంతేకాకుండా కొన్ని పట్టణాలలో వివరాలు 2లో




## జమిలి ఎన్నికల జెపిసి గడువు పొడిగింపు

- లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు

- సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక
- ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ వెల్లడి



**అక్షర వేదం/న్యూఢిల్లీ,మార్చి 25:** కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ– తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో వివరాలు 2లో



## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మరో ముగ్గురు మావోల హతం

**అక్షర వేదం/రాయపూర్,మార్చి25:** ఛత్తీస్ గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మంగళవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులను మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... వివరాలు 2లో

## తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు
# గ్రీన్ సిగ్నల్

- మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు
- మంత్రి పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి25:** ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్త్‌లను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు వివరాలు 2లో

# విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

- రిక్రూట్‌మెంట్లు పెరిగినా..డ్రాపౌట్స్ పెరగడమేమిటి
- ప్రభుత్వ తీరును నిలదీసిన బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి
- తమ హయాంలో విద్యావ్యవస్థను పటిష్టం చేశామన్న హరీష్ రావు



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి25:** టీచర్ల రిక్రూట్‌మెంట్ జరిగినా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ పెరగడం ఏమిటని తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ పద్దులుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ సాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 26 వేల మందిని మాత్రమే రిక్రూట్ చేసిందని, ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే క్రెడిట్ తీసుకుంటుందని రాకేశ్ రెడ్డి విమర్శించారు. అంతమందిని రిక్రూట్ చేశారని చెబుతున్నారు. కానీ గతంలో ఒక్కటే కాలేజీ ఉండేది. ఇప్పుడు 100కు పెరిగాయి. కానీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాలు ఇంకా గణనీయంగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. ఆయన తన ప్రసంగంలో విద్యా వ్యవస్థలో ఏర్పడిన లోపాలను ఎత్తిచూపారు. పదేళ్లలో 6,000 ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయని, గత ఏడాది లోపలే 1,800 స్కూళ్లు మూతపడిన విషయం గమనార్హమని చెప్పారు. అప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పారు, ఇప్పుడు వజ్రాల తెలంగాణ వివరాలు 2లో



## ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

**అక్షర వేదం/మహబూబ్‌నగర్, మార్చి25:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో గత ఫిబ్రవరి 22న టన్నెల్ నందు ప్రమాదం జరుగగా ఎనిమిది మంది కార్మికులు, ఇంజనీర్లు, మిషన్ ఆపరేటర్లు చిక్కుకొని జలసమాధి అయ్యారు. ప్రమాదం జరిగిన నాటి నుంచి పలు రెస్క్యూ టీంలు రేయింబవళ్లు వారి ఆచూకీం కోసం పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో కార్మికుడి మృతదేహం ఆచూకీ లభ్యమైనది. టన్నెల్‌లో సహాయక చర్యలు కొనసాగిస్తున్న రెస్క్యూ సిబ్బందికి టిబిఎం మిషన్ కింద కన్వేయర్ బెల్టు డ్రమ్‌కు 40 మీటర్ల దూరంలో మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. టన్నెల్ నందు మినీ జెసిపి ద్వారా శిథిలాలు తొలగించడం, మట్టి బురదను బయటకు పంపడం సహాయక చర్యలు కొనసాగుతుండగా శిథిలాల కింద మృతదేహం ఆనవాళ్లు కనిపించాయి. అట్టి మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఉండడం, ఆ ప్రదేశం భరించలేని దుర్వాసన వస్తుండడంతో మిగిలిన ఆరుగురి మృతదేహాలు కూడా అదే ప్రదేశంలో వివరాలు 2లో

## ఘటకేశ్వర్ రైల్వే బ్రిడ్జికి తొలగిన అడ్డంకులు

### - 50లక్షలుమంజూరు చేసిన భట్టి



**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి25:** మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చొరవతో ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనులకు నిధులు మంజూరయ్యాయి. అర్ధాంతరంగా పనులు నిలిచిపోయి పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ రైల్వే బ్రిడ్జి పనుల నిమిత్తం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.50లక్షలను మంజూరు చేశారు. దీనిపట్ల ఘట్‌కేసర్ జేఏసీ, మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పెండింగ్‌లో వివరాలు 2లో

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

- గత తీర్పులను ఎలా కాదనగలమన్న ధర్మాసనం
- విచారణ ఎప్రిల్ 2కు వాయిదా



**అక్షర వేదం/న్యూఢిల్లీ,మార్చి25:** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఫిరాయింపుల వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు చర్య తీసుకునేందుకు తగిన సమయం అని చెప్పలేదని.. అలాంటప్పుడు వాటిని కాదని తామెలా వెళ్లగలమని సుప్రీం ప్రశ్నించింది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి ఎలా రాయగలం అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.. పిటిషనర్ల తరపు వివరాలు 2లో

## ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో మరో ముగ్గురు మావోల హతం

(మొదటి పేజీ తరువాయి)

యాంటీ మావోయిస్ట్స్ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా దళాలు దంతెవాడ, బిజాపూర్ జిల్లాల సరిహద్దులో ఉన్న అడవిలో ఈరోజు ఉదయం 8 గంటల సమయంలో కాల్పులు జరిపారు. మావోయిస్టులకు, భద్రతా దళాలకు జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలతోపాటు- తుపాకులను, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు- పోలీసులు తెలిపారు. ఇంకా ఆపరేషన్ కొనసాగుతుందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసు అధికారులు తెలిపారు. కాగా, 20న బీజాపూర్, కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు మృతి చెందిన సంగతి తెలిసిందే.

## ఘటకేశ్వర్ రైల్వే బ్రిడ్జికి తొలగిన అడ్డంకులు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న రైల్వే బ్రిడ్జి పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మాజీ మంత్రి మల్లారెడ్డినికి కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో డిప్యూటీ-సీఎం భట్టివిక్రమార్కను మల్లారెడ్డి కలిసి సమస్యను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క.. రూ.50 లక్షలను మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. నిధులు మంజూరు చేయడం పట్ల భట్టి విక్రమార్క, మల్లారెడ్డికి ఘట్‌కేసర్ జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, సభ్యులు, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బండారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. మాజీ మంత్రి మల్లారెడ్డి చొరవతోనే బ్రిడ్జ్ నిర్మాణం 80 శాతం పూర్తయిందని తెలిపారు. తన సొంత నిధులను కూడా బ్రిడ్జ్ నిర్మాణానికి కేటాయించడం ఆయన గొప్పతనానికి నిదర్శనం కొనియాడారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేంతవరకు సహకారం అందిస్తారని జేఏసీ, బీఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పోలీసుశాఖతో పెట్టుకోవద్దు

### - కేటీఆర్‌ను హెచ్చరించిన రాజాసింగ్

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి25:** ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు చెప్పిన విధంగానే పోలీసులు వింటారని, పోలీసు శాఖతో పెట్టుకోవద్దని మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశంతో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఏకంగా రేవంత్ రెడ్డి బెడ్‌రూమ్‌లోకి చొచ్చుకెళ్లి మరీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత కూడా.. ఆ సమయంలో తనను అరెస్ట్ చేసిన వారిని ఏమీ చేయలేదని తెలిపారు. కానీ 'మేము అధికారంలోకి వచ్చాక రిటైరైన పోలీసుల మీద కూడా చర్యలు తీసుకుంటాం' అని ఇప్పుడు కేటీఆర్ అంటున్నారని ఎవరు అధికారంలో ఉంటే వాళు చెప్పిన విధంగా పోలీసులు లీగల్‌గానే పనిచేస్తారని... ఆ విషయం మర్చిపోయారా కేటీఆర్ అని ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టి పోలీసులు జైలుకు పంపిస్తున్నారని... బీజేపీ కార్యకర్తలపై లాఠీచార్జ్‌కు చూశారన్నారు. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు కూడా పంపించారని రాజాసింగ్ గుర్తుచేశారు. అయితే ఇందులో షాకింగ్ విషయం ఏంటంటే.. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించే సమయంలో సొంత పార్టీ నేతలు, కొంతమంది బీజేపీ అధికారులు.. పోలీసులకు మద్దతుగా నిలిచారన్నారు. ఈ విషయాన్ని ఓ పోలీస్ అధికారే స్వయంగా తనతో చెప్పారన్నారు. అయితే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చాక.. తనను అరెస్ట్ చేసిన పోలీసు అధికారులను, బీజేపీ అధికారులను ఏం చేయాలని ప్రశ్నించారు.

## హోంశాఖ నా ఫేవరేట్: కోమటిరెడ్డి

**అక్షర వేదం/హైదరాబాద్,మార్చి25:** మంత్రి పదవి వస్తదనే అనుకుంటున్నా... కెపాసిటీని బట్టి



మంత్రులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. తాజాగా మీడియా చిట్‌చాట్‌లో ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. భువనగిరి ఎంపీ బాధ్యతలు ఇస్తే.. సమర్థవంతంగా నిర్వహించానని గుర్తు చేశారు. తనకు హోంమంత్రి పదవి అంటే ఇష్టమన్నారు. ఏ పదవి వచ్చినా సమర్థవంతంగా నిర్వహిస్తాని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడతానని స్పష్టం చేశారు.. నిన్న ఢిల్లీలో సీరియస్ గానే కేబినెట్ పై చర్చ జరిగినట్లు ఉందన్నారు. తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం దాదాపుగా ఖరారు అయింది. ఉగాది నాటికి విస్తరణ పూర్తి చేయాలని భావిస్తున్నట్లు- సమాచారం. గత ఏడాదిన్నరగా విస్తరణకు సంబంధించి అనేక ఊహాగానాలు వినిపించినప్పటికీ తాజాగా అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. క్యాబినేట్ విస్తరణతో పాటు ఇతర పదవులు... నామినేటెడ్ పోస్టుల నిర్ణయం తీసుకోనున్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. సీఎంతో పాటు- డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. వీరంతా రాహుల్ గాంధీ, ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నాలుగు మంత్రి పదవులు ఎవరికి ఇవ్వలని నిర్ణయం తీసుకున్నారో తెలియాల్సి ఉంది.

## జూలైలో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానిక ఎన్నికలు ...!?

(మొదటి పేజీ తరువాయి)

మునిసిపాలిటీ ఎన్నికలు కూడా నిర్వహించవలసి ఉంది. దీంతో ఒక్కొక్క దానికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకూ పాలకవర్గాలు లేవు. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీకి సైతం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆ సమయం వరకు అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు. నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తుంది. అందుకే జూలైలో జడ్పిటిసి ఎంపీటీసీల స్థానిక ఎన్నికలు నిర్వ హించాలని ప్రాథమికంగా ఆలోచిస్తుంది. మొదట జెడ్పీటీసీ, ఎంపీటీసీ.. ఆ తరువాత సర్పంచ్, అనంతరం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇలా వరుసగా మూడు నాలుగు రకాల ఎన్నికలు జరపాలని ప్రభుత్వం అడుగులు వేస్తుంది. **ప్రధాని మోడీకి వినతి...** అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణ యించింది. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరనున్నారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి అసెంబ్లీలో తీర్మానం చేశారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లును సైతం కేంద్ర ప్రభుత్వానికి అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## జమిలి ఎన్నికల జెపిసి గడువు పొడిగింపు

### ● లోక్‌సభలో మూజువాణి ఓటుతో ఆమోదం

**అక్షర వేదం/న్యూఢిల్లీ,మార్చి 25:**'ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని 2025 వర్షాకాల సమావేశాల చివరి వారం మొదటి రోజు వరకు పొడిగించే ప్రతిపాదనను లోక్‌సభ మంగళవారం ఆమోదించింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' బిల్లు 2024 , కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు- 2024 పై లోక్‌సభలో నివేదిక సమర్పించడానికి సమయాన్ని పొడిగించాలని జాయింట్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పిపి చౌదరి మంగళవారం ప్రతిపాదించారు. దీనిని సభ మూజువాణి ఓటు- ద్వారా ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ అధ్యక్షతన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మోడీ ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బీజేపీ ఎంపీ, మాజీ న్యాయశాఖ మంత్రి పిపి చౌదరి అధ్యక్షతన 39 మంది సభ్యుల జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు- చేశారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఖర్చుచ, సమయం ఆదా అవుతాయని ప్రభుత్వం చెబుతోంది. అయితే ప్రతిపక్షాలు మాత్రం అంగీకరించడం లేదు. తాజాగా జెపిసి చైర్మన్, భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపి పిపి చౌదరి గడువు హెచ్చింపు కోసం తీర్మానాన్ని లోక్‌సభలో ప్రతిపాదించారు. సభ మూజువాణి వోటుతో తీర్మానానికి ఆమోదం తెలిపింది. రాజ్యసభ నుంచి ఒక కొత్త సభ్యుని కమిటీ-లో చేరుస్తున్నట్లు- లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలియజేశారు. రాజ్యసభ నుంచి వైసిపి ఎంపి వి విజయసాయి రెడ్డి రాజీనామాతో 39 మంది సభ్యుల కమిటీలో ఒక ఖాళీ ఏర్పడింది.జమిలి ఎన్నికలపై జెపిసిని గత శీతాకాల సమావేశాల్లో ఏర్పాటు- చేశారు. కమిటీ- కాలపరిమతి ప్రస్తుత




సమావేశాల చివరి వారం మొదటి రోజున ముగియవలసి ఉన్నది. కాగా, రానున్న వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు కమిటీ గడువును సభ పొడిగించింది. 39 మంది ఎంపిలతో ఏర్పాటు- చేసిన జెపిసి ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. కమిటీలో లోక్‌సభ నుంచి 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి కమిటీ- కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనున్నది. బిల్లుపై చేయవలసిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జెపిసి గడువు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలియజేసింది.

## తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అట్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది. లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు. మరి వారిలో కేబినెట్ బెర్త్ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్ కాంపిటేషన్ నేపథ్యంలో రాజపూజ్యం-అవమానాలు..అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాదులను ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు సంబంధించి అనర్హత పిటిషన్లపై సుప్రీం కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరవున సీనియర్ న్యాయవాది అరియామా వాదనలు వినిపిస్తున్నారు. ముగ్గురు ఎమ్మెల్యేపై వేరు వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందించలేదని.. నోటీసు కూడా ఇవ్వలేదన్నారు. ఒక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తరపున లోకసభ ఎన్నికల్లో పోటీ- చేసి ఓడిపోయారని దానం నాగేందర్ గురించి ధర్మాసం దృష్టికి తీసుకొచ్చారు న్యాయవాది. ఆ తర్వాత కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామంటున్నారని తెలిపారు. ఫిర్యాదులపై ఏం చేస్తారో... నాలుగు వారాల్లో షెడ్యూల్ చేయమని మాత్రమే హైకోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చిందని.. అయినప్పటికీ స్పీకర్ పార్టీ మారిన వారికి నోటీసులు ఇవ్వలేదన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి.. విచారణ సందర్భంగా ధర్మాసనం కొన్ని వ్యాఖ్యలు చేసిన తర్వాతే నోటీ-సు ఇచ్చారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13న మూడు వారాల్లో రి÷-లపై ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చారన్నారు. ఇప్పటికి మూడు వారాలు అయ్యిందని.. ఆ మూడు వారాలు, నోటీ-సులు ఎటు-వెళ్లాయో తెలీదని కౌశిక్ రెడ్డి న్యాయవాది తెలిపారు. తాము ఫిర్యాదు చేసి దాదాపు ఏడాది పూర్తి అయిందని.. ఇప్పటికీ స్పీకర్ షెడ్యూల్ కూడా చేయలేదని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిందా అని న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నవ్వుతూ చెప్పారు. స్పీకర్ క్వాషి జ్యూడిషియరీ అధికారాలతో ఉన్నారని.. రాజ్యాంగ పరిరక్షణకు కట్టు-బడి ఉండాలని.. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలను కూడా పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్‌పై కూడా ఉందని న్యాయవాది సుందరం తెలిపారు. ఒకవేళ అది జరగడం లేదు అని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి కూడా రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. గతంలో ఇలాంటి వ్యవహారాల్లో ముగ్గురు, ఐదుగురు రాజ్యాంగ ధర్మాసనాలు కూడా స్పీకర్‌ను తగిన సమయం అని స్పష్టంగా చెప్పలేదన్నారు. అలాంటప్పుడు తాము వాటిని కాదని ఎలా ముందుకు వెళ్లగలమని.. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేం కదా అంటూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయవాది సుందరం మాట్లాడుతూ... తగిన సమయం అనే విషయంలో ఒక్కో కేసులో ఒక్కో విధంగా నిర్ణయాలు జరిగాయన్నారు. కానీ, మూడు నెలల్లో నిర్ణయం తీసుకుని అమలు చేయాలని ఒక తీర్పులో సుప్రీంకోర్టు చెప్పిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. గతంలో రాజేంద్ర సింగ్ రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుందని... కేవలం నాలుగు వారాల్లోనే నిర్ణయం కూడా జరిగిపోయిందని తెలిపారు. రాజేంద్ర సింగ్ రాణా కేసులో మూడు నెలలు కాదని.. నాలుగు వారాలే అని స్పష్టం చేయడంతో.. అనర్హత వేటు- పడిందని ఆర్యామ సుందరం వెల్లడించారు. మరో కేసులో... తగిన సమయం అంటే నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోవాల్సి ఉంటు-ందనిని చెప్పిందని చెబుతూ.. పాడి కౌశిక్ రెడ్డి తరపున న్యాయవాది అరియామా సుందరం వాదనలను ముగించారు. అనంతరం తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు- సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ- ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు-కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అంటున్నారు. కానీ విద్యా రంగం మాత్రం దిగజారిపోతోంది. 1931 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేకుండా ఉన్నాయి. ఇన్ని వేల కోట్ల బడ్జెట్ పెట్టినా పరిస్థితి మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్లపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు. స్కూళ్లలో ఒకటే బాత్రూం ఉంటుంది, అక్కడ పందులు తిరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఎలా ప్రభుత్వ స్కూళ్లలో చదవగలరని అన్నారు. తల్లిదండ్రులు అప్పు చేసి ప్రైవేట్ స్కూళ్లకు పంపించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలని పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ సీఎం వద్ద ఉంది. కానీ సీఎం దగ్గర చాలా పనులు ఉంటాయి. కాబట్టి ఈ శాఖను మరొకరికి అప్పగిస్తే మంచిది. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేకపోతే డ్రాప్ ఔట్స్ సంఖ్య ఇంకా పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీనియర్ సభ్యుల సూచనలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రి-టైర్డ్ ఆఫీసర్ల సహాయంతో పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చాలన్నారు రాకేశ్ రెడ్డి. స్కూళ్లకు కాంపౌండ్ వాల్, శుభ్రమైన వసతులు కల్పించాలని, బడ్జెట్ కేటాయింపులను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇకపోతే ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు.బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

## ఎస్ఎల్‌బీసీ ఘటనలో మరో మృతదేహం లభ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉండే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు. రెస్క్యూ బృందాలు దుర్వాసన వస్తుండడంతో స్ప్రే బాటిల్స్ తీసుకొని లోపలికి వెళ్లారు. మృతదేహాన్ని బయటకు తీయడానికి టిబిఎం మిషన్ పరికరాలు గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించడం, మృతదేహం చుట్టూ భారీగా పేరుకుపోయిన శకలాలు, మట్టి బురద తొలగించడం లాంటి సహాయక చర్యలు వేగవంతం చేసి మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. మృతుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్ కుమార్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శవపరీక్ష అనంతరం డెడ్‌బాడీని మనోజ్ కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.

## జిల్లా అధికార ప్రతినిధిగా జక్కుల నరహరి



**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 25:** భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా గోదావరిఖనికి చెందిన సీనియర్ నాయకులు జక్కుల నరహరి నియమించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి నియామకపు ఉత్సవలను విడుదల చేశారు. 1994నుండి భారతీయ జనతా పార్టీ లో చురుకైన కార్యకర్తగా కార్పొరేషన్ నుండి జిల్లా స్థాయి వరకు వివిధ పదవులలో పార్టీ అభివృద్ధికి పని చేశారని, పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధికార ప్రతినిధిగా జక్కుల నరహరిని ప్రకటించడం పట్ల పలువురు హర్ష వ్యక్త చేశారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, రామగుండం నియోజకవర్గ బాధ్యులు అందరికీ నరహరి కృతజ్ఞతలు తెలిపారు.

## కొడవటూరు సిద్ధేశ్వరస్వామి హుండీ లెక్కింపు ఆదాయం 3,80,145



**బచ్చన్నపేట,మార్చి 25(అక్షరవేదం):** మండలంలోని కొడవటూరు సిద్దేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు మంగళవారం జరిగింది.ఆలయ ఈవో చిందం వంశీ ఆద్వర్యంలో ఈ హుండీ లెక్కింపు జరుగగా ప్రత్యేకాధికారిగా వెంకట్ లక్ష్మి హజరయ్యారు. ఈ సందర్భంగా హుండీ లెక్కించగా రూ. 3, 80, 145 ఆదాయం వచ్చిందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ప్రధాన పూజారి ఓంనమశివాయ, డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి, రాములు, రాజయ్య, రామకృష్ణ, రమేశ్, శివరాములు, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, తిరుపతిరెడ్డి, బిక్షపతి, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమేశ్వర్, సిబ్బంది లక్ష్మికాంత్ రెడ్డి, భానుప్రకాష్ రెడ్డి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బండనాగారంలో గ్రామంలో బాట సమస్య పరిష్కారం

**- బచ్చన్నపేట తహసిల్దార్ ప్రకాష్ రావు.**

**- హర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు**



**బచ్చన్నపేట మార్చి 25(అక్షరవేదం):** మండలంలోని బండనాగారం గ్రామంలో సుమారు వందేళ్లుగా నడుస్తున్న బాట సమస్యకు మంగళవారం స్థానిక తహసిల్దార్ ప్రకాశ్ రావు పరిష్కార మార్గం చూపారు. వివరాల్లోకి వెల్లితే... గ్రామంలో వందేళ్లుగా నడుస్తున్న బాటకు సిద్దులు అనే రైతు ముళ్ల కంప వేయడం మూలంగా ఆ గ్రామస్థులు ఎంతో ఇబ్బంది పడ్డారు. ఈ మేరకు ప్రజావాణిలో ధరఖాస్తు చేయగా ఆర్ ఐ తో కలిసి వెల్లి సిద్ధులుతో పాటు చుట్టు పక్కల ప్రజలతో, రైతులతో మాట్లాడి ముళ్ల కంపను తొలగింప చేశారు. ఆ కంప మూలంగా ఏడు ముస్లీం కుటుంబాలు, పాఠశాలకు వెల్లే విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. సిద్దులుతో మాట్లాడంతో ఆయన ఒప్పుకోవడం జరిగిందని తహసిల్దార్ ప్రకాశ్రరావు తెలిపారు. అడగ్గానే ఒప్పుకున్న సిద్దులుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కోసం తాను ఒ మెట్టు దిగడం పట్ల అభినందించారు.

## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించిన జిల్లా జడ్జి గంటా కవిత దేవి

**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా మార్చి 25 జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో వసతి సౌకర్యాలను పరిశీలించారు.మరియు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనము ఇవ్వాలన్నారు.జడ్జి చొరవతో ప్రభుత్వ అధికారులు స్పందించి వంటశాలను,బాత్రూమ్స్ నిర్మాణాలు జరగటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాల ప్రధాన ప్రహరీ గోడ మరియు కిటికీలు ఏర్పాటు గురించి నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు.



# క్యాన్సర్ బాధితుడి మాటలకు మంత్రి శ్రీధర్ బాబు కన్నీళ్లు

**● కోరిక మేరకు క్రికెట్ కిట్ అందజేత ● అన్నగా అండగా ఉంటానని భరోసా**



**అక్షర వేదం/ హైదరాబాద్:** "సార్, నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. పెద్ద క్రికెటర్ కావాలని కలగన్నా.. నాకో క్రికెట్ కిట్ ఇప్పించండి సార్" క్యాన్సర్ తో పోరాడుతున్న ఓ యువకుడి మాటలివి. వింటే మనసున్న ప్రతీ మనిషికీ గుండె చెమర్చక మానదు. ఈ మాటలకే మంత్రి శ్రీధర్ బాబు ఏకంగా కన్నీళ్లు పెట్టుకున్నారు. భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గం లోని పలిమేల మండలం సర్వాయ్ పేట గ్రామానికి చెందిన భౌత్ నితిన్ కాన్సర్ తో బాధపడుతూ... హైదరాబాద్ లోని స్పర్శ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా ఆసుపత్రికెళ్లి పరామర్శించారు. నేనున్నానని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా నితిన్ మాటలకు కన్నీళ్లు పెట్టుకున్న శ్రీధర్ బాబు.. అప్పటికప్పుడు క్రికెట్ కిట్ తెప్పించి అతని కోరికను నెరవేర్చారు. సొంతన్నగా వెంట నిలుస్తానని, ఏ అవసరమున్నా నేరుగా నన్ను సంప్రదించండి అంటూ నితిన్ తల్లిదండ్రులకు మంత్రి శ్రీధర్ బాబు ధైర్యం చెప్పారు.

## ప్రభుత్వ స్థలాల్లో పేదలు నిర్మించుకున్న పేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి: జాన్ వెస్లీ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి





**అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 25:** సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికై మంగళవారం రామగుండం మున్సిపల్ కార్యాల యం వద్ద మహా ధర్నా చేపట్టారు. ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరై మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు పథకం తప్ప ఇంకేవి అమలు చేయలేదని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో కూడా రైతాంగం, విద్య, వైద్యం, కార్మిక రంగాన్ని విస్మరించిందని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో కూడా పేదలకు ఒరిగింది ఏమీ లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సంపన్నుల కోసం పని చేస్తున్నాయని అన్నారు. దేశంలో పేద, దనిక అంతరాలు పెరిగిపోతున్నాయని దీనికి కారణం పాలకులేనని విమర్శించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఎం ఆధ్వర్యంలో 3సంవత్సరాల క్రితం భూపోరాటం చేసి 4కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు ఆరువందల మందికి ఇండ్ల స్థలాలు ఇప్పించడం జరిగిందని అన్నారు. వారు ఇప్పుడు ఇండ్లు కట్టుకుని నివసిస్తున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పట్టాలు ఇవ్వాలని, ఇంటి నెంబర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణి, మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు బిల్డింగ్, ట్రాన్స్ పోర్ట్, హమాలీ తదితర అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ప్రజలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని వెంటనే పరిష్కరించకుంటే భవిష్యత్తులో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మహా ధర్నా అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎ.మహేశ్వరి వ్యవహరించగా రాష్ట్ర కమిటీ సభ్యులు బిక్షమయ్య, భూపాల్ స్థానిక సమస్యలపై,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు. జిల్లా కార్యదర్శి వై.యాకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఎ.ముత్యం రావు, ఎం.రామాచారి,జిల్లా కమిటీ సభ్యులు సారయ్య, శ్రీనివాస్, శంకర్, బిక్షపతి,శైలజ,గణేశ్, జ్యోతి,రవీందర్,అశోక్, నాయకులు నాగమణి,ఉపేందర్, సంజీవ్,లక్ష్మారెడ్డి,నాగలక్ష్మి, లతోపాటు సుమారు ఐదువందల మంది ప్రజలు పాల్గొన్నారు.

# బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలే..

**● కాంగ్రెస్ పార్టీకి వన్ సైడేడ్‌గా బంజారా కమ్యూనిటీ.. ● బంజారాలను కాంగ్రెస్ పార్టీ దూరం చేసుకోవద్దు. ● ఈ అంశంపై నేడు (బుధవారం) సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో గిరిజన సంఘాల సమావేశం. ● గిరిజన సంఘాల సమావేశంలో గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్..**

**అక్షర వేదం,హైదరాబాద్:** గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వన్ సైడేడ్ గా నిలబడిన కమ్యూనిటీ ఏదైనా ఉంది అంటే అది బంజారా కమ్యూనిటీ అని గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహాన్ అన్నారు. అలాంటి బంజారాలకు మంత్రి పదవులలో చోటు కల్పించాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం లోయర్ ట్యాంక్ బండ్ లో బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వెంకటేష్ చౌహాన్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర బంజారాలదేనని, బంజారా కమ్యూనిటీకి కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యానికి ఎంతో చారిత్రాత్మకమైనటువంటి అవినావభావ సంబంధం ఉందన్నారు. బంజారా కమ్యూనిటీ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచినా ఎమ్మెల్యల్లో సీనియార్టీ ఉన్న వారికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని కోరారు. అలానే బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ బుధవారం (నేడు) సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో గిరిజన సంఘాల సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి గిరిజన కుల సంఘాలు కమ్యూనిటీ పెద్దలు ఉద్యోగ విద్యార్థి ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో గిరిజన శక్తి గిరిజన సంఘాల నాయకులు నేనావత్ చిరంజీవి నాయక్, ధరావత్ వెంకటేష్ నాయక్, మోతిలాల్ నాయక్, రవి నాయక్, మధు నాయక్, శ్రీమాన్ నాయక్, నగేష్ నాయక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# బిసిలు 56 శాతం ఉంటే 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం అని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ,బహునుల పార్టీ అవ్వదు ??

**● బీసీలకు రిజర్వేషన్‌లు ఇచ్చిన మండల్ కమిషన్ కి వ్యతిరేకంగా BJP కమండల్ ఉద్యమం చేసి మోసం చేసిన అది మన బహుజనుల పార్టీ కాదు??? ● ఇంకా చైతన్యం లేని నా బిసి ఎస్సీ ఎస్టీ మత మైనారిటీ బహుజన కూలాలు అంటూ బాధ పడ్డ?? :**

**● బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్**



**అక్షర వేదం/మరిపెడ :** మరిపెడ మండల కేంద్రం లో బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ అసెంబ్లీ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ గారి కార్యాలయము లో బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు భాషిపంగు మహేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన



బసపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ గారు విలేఖరులతో మాట్లాడుతూ " రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిల గొంతు లను తడిగుడ్డతో కోస్తున్న మనువాద కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ లు అని ధ్వజం ఎత్తారు 56 శాతం ఉన్న బిసి కూలాలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలు కోసం మేనిఫెస్టో లో ఉచిత వాగ్దానాలు ఇస్తూ సాక్షాత్తు పార్లమెంటు/అసెంబ్లీ లలో మేము హామీలు ఇచ్చి గెలిచినం వాటిని అమలు చేయాలంటే కేంద్రం మీద రాష్ట్రం, రాష్ట్రం మీద కేంద్రం మాటలు దాటవేస్తూ తప్పించుకోవడం ప్యాషన్ అయిపోయింది అని దుయ్యబట్టారు.దీనిని గమనించక కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీల్లో ఇంకా అమాయక చక్రవర్తుల లాగా ఉంటున్న తమ పిల్లల భవిష్యత్తు ని బంగాళాఖాతంలో కలుపుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మతమైనార్టీ అగ్రకులాల పేదల తల్లిదండ్రుల కి సోయి లేకపోవడం తో గొర్రె కషాయి ని నమ్మిన మాదిరిగా దొంగ %దీజ% ప్రధానమంత్రి నని చెప్పి మూడు సార్ల ప్రధానమంత్రి అయ్యి రాజ్యాంగం ని తీసివేయాలి అని నిద్రాహారాలు లేకుండా పని చేస్తున్న ఆర్ ఎస్ ఎస్ నరేంద్ర మోడీ 1989 లాల్ కృష్ణ అద్వానీ, వాజ్ పాయ్ దొంగ దీక్షలు చేసి మండల్ కమిషన్ కి వ్యతిరేకంగా కమండల్ ఉద్యమం చేసి విపి సింగ్ ప్రధానమంత్రి ప్రభుత్వం ని కూల్చివేసిన ద్రోహులు కాంగ్రెస్ పార్టీ, బిజెపి అనే సంగతి తెలిసిందే అని తెలియ చేసారుఇంకనైనా మారి బిసిల పార్టీ అయినా ?? బహుజన్ సమాజ్ పార్టీ ?? ని 3వ జాతీయ పార్టీ, బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని బసపా ను 14/04/1984 డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 13500 గ్రామ పంచాయతీ సర్పంచ్/ వార్డుమెంబర్ స్థానాలను కైవసం చేసుకుంటాం అని బహుజన కూలాల ఐక్యత చాటుతామన్నారు... బెహన్జీ కుమారి మాయావతి నీ ప్రధానమంత్రి గా చేసి తిరిగి భారత రాజ్యాంగం ని పునరుద్ధరణ చేస్తాం మని, 150 కోట్ల భారత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈకార్యక్రమంలో దార్ల శివరాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఎల్ విజయ్ కాంత్, అభినాయక్ తేజవత్ జిల్లా ఇంఛార్జి లు జిల్లా అధ్యక్షులు ఈసంపల్లి ఉపేందర్,జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, గుగులోత్ నరేష్ నాయక్ మానుకోట అసెంబ్లీ ఇంచార్జీ, జినక సువార్త డోర్నకల్ అసెంబ్లీ మహిళా కన్వీనర్, డోర్నకల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బందెల కిరణ్ కుమార్, జినక క్రిష్ణమూర్తి మరిపెడ మండల అధ్యక్షులు ,గుద్దేటి మనోజ్ కుమార్ డోర్నకల్ మండల అధ్యక్షులు,మరిపెడ మండల కార్యదర్శి గుగులోత్ మోహన్ నాయక్ లు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఆందోళనలో ఉన్నారు



**అక్షర వేదం/అలంపూర్/అయిజ:** అలంపూర్ నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల బి.జె.పి.అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి అయిపోయి వారం రోజులు గడుస్తున్న ఇంతవరకు దోస్తు ఆన్లైన్ అప్లికేషన్ సంబంధించిన కన్వీనర్ నియమించకపోవడం రాష్ట్ర ప్రభుత్వం చాలా దారుణం ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతకు ఈ విద్యా సంవత్సరానికి డిగ్రీ అప్లికేషన్ తీసుకుంటారా లేదా ఏంటి ఆలస్యం అని విద్యార్థులు చాలా భయాందోళనలో ఉన్నారు. ఈ డిగ్రీ దోస్త్ అప్లికేషన్ 2016 2017 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది గతంలో విద్యార్థులకు 200రూపాయలు అప్లికేషన్ ఫీజు తీసుకొని చేసినట్లయితే రాష్ట్రంలో ఏ కాలేజీలో అయినా చేరడానికి ఈ దరఖాస్తు ఉపయోగపడేది.ఈ దోస్తు అప్లికేషన్ మార్చినట్లయితే ఏ కాలేజీలో చేరాలంటే ఆ కాలేజీకి వెళ్లి అప్లికేషన్ ఫీజులు కట్టాల్సిందే అలా అన్ని కాలేజీలలో అప్లికేషన్ పెట్టుకోవాలి అంటే విద్యార్థిని విద్యార్థినిలకు చాలా ఆర్థిక భారం అవుతుంది.కాబట్టి దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ దోస్త్ కు సంబంధించిన కన్వీనర్ వెంటనే నియమించాలి నియమించి విద్యార్థులకు ఒక భరోసా ఇవ్వాలి ఎందుకంటే వారి భవిష్యత్తు విద్యపైనే ఆధారపడి ఉంది.కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై తక్షణమే ఆలోచింపజేసి కన్వీనర్ ను నియమించాలి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు భీమ్సేన్ రావు పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, భూత్ అధ్యక్షులు నరసింహులు తేజ్ వీరన్న,మరియు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నెలవారీ నేరసమీక్షా సమావేశం



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా మార్చి 25 జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ హాల్ లో సోమవారం గద్వాల జిల్లా ఎస్పీ.టీ.శ్రీనివాస్ రావు పోలీస్ అధికారులతో నెలవారీ నేరసమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఓల్డ్ యూ.ఐ,గ్రేవ్ కేసులు,ఎస్టీ,ఎస్సీ కేసులు,కాంటెస్టెడ్ కేసులపై రివ్యూ నిర్వహించారు మరియు నమోదు అయిన కేసులలో శిక్షల శాతంను పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యల పై సమీక్ష నిర్వహించడం జరిగింది.పెండింగ్ ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్,నాన్ గ్రేవ్ కేసుల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులందరూ న్యాయధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్ కేసులను పూర్తిస్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేసి డిస్పోజల్ చేయాలని సూచించారు.ఫోక్సో ఎస్సీ,ఎస్టీ,గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి,కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలనీ,కోర్టుల లో పెండింగ్ ఉన్న సీసీ,నెంబర్ లు త్వరగా తీసుకోవాలని సూచించారు. ఏదైనా కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలనీ,పోక్సో,ఎస్సీ,ఎస్టీ కేసులలో 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలని,ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు.సింపుల్ హర్ట్,ల్యాండ్ డిస్ప్యూట్ కేసులలలో ఇరు వర్గాలను బైండోవర్ చెయ్యాలని సూచించారు.ఇసుక,పీడీఎస్ రైస్ ఎట్టి పరిస్థితులలో అక్రమ రవాణా జరగకుండా చూడాలని సీసీ కెమెరాలను ప్రతిరోజూ మానిటర్ చేయాలని పని చెయ్యని సీసీ కెమెరాలను వెంటనే బాగు చేయించాలని సూచించారు ఈ సమావేశంలో ఈ సమీక్షా సమావేశంలో డి.ఎస్పీ.వై. మోగిలయ్య,సీసీ,ఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి,గద్వాల్,ఆలంపూర్, శాంతినగర్ సీఐ,లు టి.శ్రీను,రవి బాబు,టాటా బాబు,అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు,ఆయా విభాగాల ఎస్సై లు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేయడానికే కొత్త నినాదాలు స్థానిక ఎన్నికల కోసమే రాజీవ్ యువ వికాసం

**● బి.ఎస్.పి. జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు**



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల/ఇటిక్యాల:** ప్రజలను మరోసారి మభ్య పెట్టేందుకు కాంగ్రెస్ కొత్త నినాదాలు తెరపైకి తీసుకుస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. మంగళవారం ఇటిక్యాల మండలంలో కార్యకర్తలతో కలిసి మాట్లాడారు.రాజ్యాంగ పితామహుడు డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన కాంగ్రెస్ నేడు జై భీమ్ నినాదంతో దళితులను మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు.రెండు ఓట్ల విధానాన్ని వ్యతిరేకించింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు.కాకా కలేల్కర్ కమిషన్ ను అవమానించి, వ్యతిరేకించిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.మండల్ కమిషన్ కు వ్యతిరేకంగా ఆర్.ఎస్.ఎస్.సంస్థతో చేతులు కలిపి బీసీల రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ నేడు జై సంవిధాన్ నినాదం పేరుతో మరోసారి బీసీలను మోసం చేయడానికి కుట్రలు చేస్తుందన్నారు భారతదేశానికి రాజ్యాంగాన్ని రాయకుండా అడుగడుగునా అడ్డుపడిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయేనని ఈ సందర్భంగా ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను పక్కదారి పట్టించేందుకు కాంగ్రెస్ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తుందన్నారు.త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాజీవ్ యువ వికాసంను తీసుకొచ్చిందన్నారు.ప్రజలను ఆకర్షించడానికి మాత్రమే సంక్షేమ పథకాలను పదే,పదే,గుర్తు చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ ప్రజలు కాంగ్రెస్,కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అప్రమత్తంగా ఉండాలని సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజు,బాబు,పాల్గొనడం జరిగింది.

# అలంపూర్ ఎక్స్ రోడ్ సమీపంలో ఉన్న 100 పడకల హాస్పిటల్‌ను వెంటనే ప్రారంభం చేయాలి

**● బీ.జే.పీ.జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఏస్.రామచంద్రారెడ్డి**

**అక్షర వేదం/అలంపూర్:** అలంపూర్ ఎక్స్ రోడ్ 100 పడకల హాస్పిటల్ దగ్గర బీజేపీ నాయకులు ధర్నా చేశారు.కార్యక్రమంను ఉద్దేశించి మాజీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ 05-10-2023 నాడు సుమారు 30 కోట్లతో ఏరియా హాస్పిటల్ ను ప్రారంభం చేసిన నిరుపయోగంగా ఉంది.వాస్తవానికి 120మెంబర్స్ స్టాఫ్ ఉండాలి కాని కేవలం వాచ్మెన్ మాత్రం ఉన్నారు.ఒక్క డాక్టర్ కూడ లేరని అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న ఏకైక ఏరియా హాస్పిటల్ కాని రోగులకు ఎలాంటి సేవకు నోచుకోలేదు అని అన్నారు ఎన్.హెచ్.44 సమీపంలో,చాలా ప్రమాదాలు జరుగుతున్న రాష్ట్రంలో చివరి బార్డర్ లో ఉన్న అటు కర్నూల్ వెళితే మన రోగులను పట్టించు కోవడం లేదు రోగులకు చాలా ఇబ్బందిగా ఉంది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏరియా హాస్పిటల్ ప్రారంభం చేయాలి,లేని పక్షంలో నియోజకవర్గ ప్రజల తరుపున పోరాటం చేస్తాము అని అన్నారు స్థానిక ఎంపి,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ చొరవ తీసుకొని ఏప్రిల్ 15 లోపు ప్రారంభం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలోఅలంపూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాజగోపాల్ స్టేట్ బీ.జే.వై.ఎం.రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ శర్మ,అలంపూర్ మండల ఇంచార్జ్ నాగేశ్వర్ రెడ్డి,ఉండవెల్లి మండల అధ్యక్షుడు పిడుగు వెంకటేష్,అలంపూర్ మండల అధ్యక్షుడు గోంగల్ల ఈశ్వర్ మానవపాడు మండల అధ్యక్షుడు మురళీకృష్ణ,వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బి.నాగరాజు,వడ్డేపల్లి టౌన్ అధ్యక్షుడు రామకృష్ణ,రాజోలి మండల అధ్యక్షుడు శశి కుమార్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రంగస్వామి మాజీ మండల అధ్యక్షుడు నరసింహ,అదేవిధంగా కార్యకర్తలు రాజశేఖర్ మధురవాణి జగన్మోహన్ రెడ్డి,సుధాకర్ యాదవ్,రవికుమార్ దాన రెడ్డి,దాస నరసింహ,సాయి బాబా,మల్లికార్జున్,రాఘవేంద్రలక్ష్మీనారాయణ,తిమ్మప్ప,ఉపేందర్,గోపి,బాలకృష్ణపాల్గొనడం జరిగింది.



# సంస్థాన దీశుల బావులను కాపాడండి

**● సోమనాద్రి రాజులు ఈ నడిగడ్డలో వేల బావులు ప్రజల కోసం తవ్వితే. ఇక్కడున్న నాయకులు మాత్రం**

**● పురాతన స్థలాలను కబ్జా చేస్తూ కోట్లు కొల్లగొడుతున్నారు**





**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** ఈ గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హాల్ కు అనుకోని ఉన్న పురాతన బావిని పూడ్చి వేయడం దారుణం.అందుకు గాను నేడు జిల్లా కలెక్టర్ బి.ఏం.సంతోష్ కి వారిపై చర్యలు తీసుకోవాలని చరిత్ర కలిగిన బావులను కాపాడాలని జిల్లా అధ్యక్షుడు తపాలా రామాంజనేయులు మరియు బిజెపి నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు తపాల రామాంజనేయులు మాట్లాడుతూ గద్వాలలో ఉన్న బావులను డీ.కే.అరుణమ్మ హయంలో మున్సిపాలిటీ దగ్గర ఉన్న లింగమ్మ,చొక్కమ్మ బావులను పునరుద్ధరించి అభివృద్ధిలోకి తెస్తూ,ఆ బావులను గద్వాల జాతరలో బ్రహ్మోత్సవాలకు ఉపయోగించడం జరుగుతుంది. ఎండాకాలంలో ఆ బావులలో ప్రజలు సేద తీరుతు,పిల్లలకు స్విమ్మింగ్ నేర్పిస్తూ బావులకు పునర్వైభవం తీసుకొస్తున్నారు. ఇప్పుడేమో ఇక్కడి నాయకుల అధికార పార్టీ నాయకుల అండదండలతో కోట్ల రూపాయల విలువ చేసే స్థలాలను కబ్జా చేయడమే కాకుండా ప్రజలకు ఉపయోగపడే బావులను కనుమరుగు చేస్తున్నారు. ఇక్కడున్న అధికారులకు పిర్యాదు చేస్తున్న వాటిపై స్పందించకపోగా కబ్జా దారులకు అండగా నిలవడం తో ఆక్రమార్కులు ఆడిందే ఆట పాడిందే పాటగా మారిపోయింది. అక్కడున్న కొత్త బావిని పూడ్చడానికి టిప్పర్ లతో మట్టిని తరలించి దాదాపు 90%బావిని పూడ్చివేసిన కూడా అధికారులు అటు కన్నెత్తి చూడడం లేదంటే డబ్బులు చేతులు మారుతున్నట్టు కనిపించడం జరుగుతుందనీ అన్నారు.కబ్జా దారులు బావితో పాటు ఆ బావికి సంబంధించిన దాదాపు 1ఎకరా పైగా కూడా స్థలాన్ని కబ్జా చేసి ఉండొచ్చు అనే అనుమానం కలుగుతోంది,దీనిపై కూడ రెవిన్యూ అధికారులు ఆ సర్వే నంబర్ పై సర్వే చేసి ఆక్రమణకు గురి అయిన బావిని దానికి సంబంధించిన స్థలాన్ని కాపాడి గద్వాల మున్సిపాలిటికి అప్పగించాలని జిల్లా బీజేపీ పార్టీ డిమాండ్ చేస్తుంది.జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఆక్రమనకు కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడి ఆ అక్రమ కబ్జా దారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని,ఆ బావిని పూడ్చడానికి మట్టిని తరలించిన వ్యక్తులపై కేసులు చేస్తూ,మట్టిని తరలించిన టిప్పర్ లను సీజ్ చెయ్యాలని కోరుతున్నాము. పురావస్తు శాఖ వారితో మాట్లాడి ఇక్కడున్న పురాతనమైన కట్టడాలపై విచారణ చేయించి వాటికి సంబంధించిన నిధులతో ఇక్కడి పురాతన కట్టడాలను పునరిద్ధరించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్,ఎక్బోటే, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివా రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రజక నరసింహ,కే.కే రెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,జిల్లా మహిళ మోర్చా నాయకురాలు స్వప్న,పార్లమెంట్ మాజీ కో కన్వీనర్ శ్యామ్ రావ్,గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు,నరసింహ శెట్టి,బిజెపి సీనియర్ నాయకులు బండల పాండు,గీత రెడ్డి,డబ్బిలేటి నరసింహ,మోహన్ రెడ్డి,పాండు,వాసు,పసుల రామకృష్ణ,నరేష్ గౌడ్,శ్రీధర్ గౌడ్,పాల్గొన్నారు.

# దేవస్థానం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి కార్యాచరణ అమలు చేయాలి: జిల్లా కలెక్టర్



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల్(మార్చి 25):** ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం, ఆలంపూర్ యొక్క ఆధ్యాత్మిక/యాత్రా అవసరాలు, స్థిరమైన పర్యాటకాన్ని దృష్టిలో ఉంచుకొని సమగ్ర పునర్వ్యవస్థీకరణ ప్రధాన ప్రణాళికపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కొరకు ఏర్పాటైన పర్యవేక్షణ అభివృద్ధి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలంపూర్ పునరుద్ధరణ ప్రణాళికను ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. ఆలంపూర్ తెలంగాణలో ఏకైక శక్తిపీఠంగా ఉన్నందున, దీని ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని దేవాలయ అభివృద్ధితో పాటుపర్యాటక అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు,ఆలయ పరిసరాల అభివృద్ధి, మరియు సమగ్ర ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. ప్రసాద్ పథకం భవనానికి నీటి సరఫర కోసం మున్సిపల్ కమిషనర్, ఇంట్రా ఈ.ఈ,పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు నది నుంచి నీటి శుద్ధి విషయంపై ఫీల్డ్ విజిట్ నిర్వహించి,15 రోజుల్లో వ్యయ అంచనాలను సమర్పించాలన్నారు. ప్రసాద్ పథకం భవనాన్ని టూరిజం శాఖ అధికారులు వెంటనే దేవదాయ శాఖకు అప్పగించాలని సూచించారు. దేవాలయానికి అనుసంధానించే రహదారుల అభివృద్ధికి గాంధీ జంక్షన్ నుండి ఆలయం వరకు రహదారి వివరాలు సిద్ధం చేయాలని,మురుగునీటి కాలువ వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. దేవాలయ పరిసర ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ను, భక్తులకు త్రాగునీటి సదుపాయంతో పాటు క్లాక్ రూమ్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీవో శ్రీనివాసరావు, రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, అసిస్టెంట్ స్థపతి గణేష్,ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, టెంపుల్ డిజైనర్ గోవింద హరి, ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి, ఈ.ఓ పురేందర్,డిపిఓ నాగేంద్రం, అలంపూర్ తహసీల్దార్ మంజుల,మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బిఎస్.ఈ. వనజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కిట్సోజన్ 2025 పోటీల్లో మంథని జెఎన్టియు జట్టు ద్వితీయ స్థానం



**అక్షర వేదం/రామగిరి:** హుజురాబాద్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి కిట్సోజన్ 2025 పోటీల్లో మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల బాలుర జట్టు ద్వితీయ స్థానం దక్కించుకుంది.అలాగే షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలోను రెండవ బహుమతి కైవసం చేసుకున్నారు.విజేతలను మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో జరిగే టోర్నమెంట్లో గెలిచి కళాశాలకు పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్,ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి,డా.సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు ఆదేశాలమేరకు సీఎం.ఆర్.ఎఫ్ చెక్కు పంపిణీ



**అక్షర వేదం/అలంపూర్:** ఇటిక్యాల ఎర్రవల్లి మండల ఇన్చార్జి బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి జోగుళాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఇటిక్యాల వేముల గ్రామానికి చెందిన నరసమ్మ కి సీఎం.ఆర్.ఎఫ్. ద్వారా 12.000/- రూపాయల చెక్కులను అందించడం జరిగినది. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# హాస్టల్ వార్డెన్ ఉద్యోగం సాధించిన యువకుడు



**అక్షర వేదం/గద్వాల/గట్టు:** గత వారం విడుదలైన గ్రూప్ 3 పోస్టుల్లో వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ గా ఉద్యోగం సాధించిన గద్వాల నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం మిట్టదొడ్డి గ్రామానికి చెందిన తెలుగు రమేష్ ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు గ్రామ పంచాయితీలో సెక్రటరీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహకారంతో ఘనంగా రమేష్ తో పాటు తన ఎదుగుదలకు కారకురాలైన తన తల్లికి కూడా ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మాలాంటి ఉద్యోగాలు సాధించిన వారిని చూపించైనా మీ పిల్లలకు చదువు మీద శ్రద్ధ పెరిగేలా చేయండి.నాలాంటి వాళ్ళు చాలా మంది మన ఊరిలో తయారు కావాలని కోరుకుంటున్నా అని అన్నారు.నాకు గ్రూప్ 1 ఉద్యోగం సాధించాలని ఆశ కానీ మిస్ అయింది.ఈ ఉద్యోగం సాధించినందుకు కూడా సంతోషంగానే ఉంది కష్టపడి ఇష్టంతో చదివితేనే ఉద్యోగాలు సాధిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మరియు గ్రామ పంచాయితీ అధికారులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

# మహిళ రైతులు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన సబ్సిడీ పథకం దరఖాస్తు చేసుకోవాలి...

**- అంతర్గాం మండల వ్యవసాయ అధికారి కలువల సతీష్**



**అక్షర వేదం/అంతర్గాం, మార్చి 25 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని మహిళ రైతు లు రాష్ట్రీయ కృషి వికాస్ మిషన్ యోజన లో భాగంగా వ్యవసాయ యంత్రాల పరికరముల పథకం 2024 -25 సంవత్సరం పథకం ద్వారా మండలానికి వ్యవసాయ పరికరాలు సబ్సిడీ ద్వారా మహిళ రైతులకు అందజేయుటకు మహిళా రైతులు మండల రైతు వేదికలో వ్యవసాయ అధికారికి దరఖాస్తులను మార్చి 28వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కలువల సతీష్ కుమార్ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూమండలంలోని ప్రతి మహిళా రైతులకు ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రీయ కృషి వికాస్ మిషన్ యోజన వ్యవసాయ యంత్రాల పరికరముల పథకం 2024 -25 సంవత్సరం పథకం ద్వారా మహిళా రైతులకు సబ్సిడీ అందజేయడం జరుగుతుందని ఈ పథకం ద్వారా ప్రభుత్వం మండలానికి అందించేటువంటి పరికరాలు బ్యాటరీ చేతి పిచికారి పంపులు 04, పథార్ స్ప్రేయర్లు, రోట్ వేటర్స్ ,కల్టివేటర్స్, కేజీ వీల్స్, రోడ్డు పడ్లర్స్, బ్రష్ కట్టర్స్, ట్రాక్టర్స్ నియోజకవర్గానికి 01 మండలానికి మొత్తం 12 పరికరాలు ఇవ్వటం జరుగుతుంది. దీనికి గ్రామంలోని ప్రతి మహిళలు చివరి తేదీ మార్చి 28వ తేదీలోపు సంబంధిత ధ్రువపత్రాలు ఆధార్ కార్డు, ఆర్ సి బుక్ నకల్, కుటుంబ సభ్యుల భూమి మొత్తం ధ్రువీకరణ పత్రం తాసిల్దార్ ద్వారా తీసుకొని రావాలని మండల వ్యవసాయ అధికారి కలువల సతీష్ తెలిపారు.

# త్వరలో టీ.ఎస్.ఎస్.పీ. కానిస్టేబుల్ ఉద్యోగ నియామక సర్టిఫికెట్స్ వెరిఫికేషన్

**● రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి ధన్యవాదాలు తెలిపిన అభ్యర్థులు**



అక్షర వేదం/వనపర్తి :2018 బ్యాచ్ టీ.ఎస్.ఎస్.పీ. కానిస్టేబుల్ ఉద్యోగ నియామక సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ త్వరలోనే ప్రారంభించనున్నట్లు పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ వెల్లడించారని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు.మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం భారీగా వచ్చిన 2018 బ్యాచ్ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ పోస్టుకు ఎంపికైన అభ్యర్థులు చిన్నారెడ్డి ని కలిసి నియామక ప్రక్రియ గురించి సహాయం కోరారు.వెంటనే స్పందించిన చిన్నారెడ్డి గారు పోలీస్ రిక్రూట్మెంట్ చైర్మన్ తో ఫోన్ లో మాట్లాడారు. త్వరలోనే నియామక ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు చెప్పినట్లు చిన్నారెడ్డి అభ్యర్థులకు వివరించారు. దీంతో అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేస్తూ చిన్నారెడ్డి కి బొకే ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు.ప్రజావాణిలో 368 దరఖాస్తులు దరఖాస్థులు స్వీకరించిన చిన్నారెడ్డి , దివ్యమహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 368 దరఖాస్తులు అందాయి.పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 76, విద్యుత్ శాఖకు సంబంధించి 30, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 70, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 110 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 54 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.ప్రజావాణి ఇంచార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ దాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి , స్టేట్ నోడల్ అధికారి దివ్య దరఖాస్థులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబందిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను వెంటనే పరిష్కరించారు.

# ధర్మారంలో ఆశా వర్కర్ల నిరసన...



అక్షర వేదం/ధర్మారం: పెద్దపల్లి జిల్లా ధర్మారం అంబేద్కర్ కూడలి వద్ద మండలంలో అశ కార్యకర్తలు మానవ హారంగ ఏర్పడి మంగళవారం నిరసన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి అశ వర్కర్స్ కి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. స్థిరవేతనం నెలకు రూ.18వేల చొప్పున నిర్ణయించాలని డిమాండ్ చేశారు. శాసనసభ సమావేశాలు ముగిసేలోగా తమ డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ అశ వర్కర్స్ యూనియన్ (సి ఐ టి యు) ఆధ్వర్యంలో శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తలను అడ్డుకోవడం సరికాదన్నారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతూ పోరాటం చేస్తున్న వారిపై ముందస్తు అరెస్టు చేయడం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ ఆరోగ్య మిషన్ రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పలు డిమాండ్ లతో ప్రభుత్వంపై పోరాటం సాగిస్తున్న ఈ తరుణంలో ముందస్తు అరెస్టులు చేసి ప్రజా గొంతులను అణచివేసే ప్రయత్నం చేయడం ఏంటని ఆరోపించారు. ఇప్పటికైనా తమను గుర్తించి వారి డిమాండ్లను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వప్న, మంజుల,లత, లావణ్య, పద్మ, వకుల దేవి, స్వప్న, సంధ్య, అంజలి, మల్లీశ్వరి, దైవకృప,సరోజన, మంజుల తదితరులు ఉన్నారు.

# అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్‌కి వినతి

**● బిజెపి నాయకులు..**

అక్షర వేదం/పెద్దపల్లి: ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షానికి పెద్దపల్లి మండలంలో రైతుల వరి,మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిని నష్టపోవడం జరిగినది.అకాల వర్షం ఆరుకాలం కష్టపడి పండించిన రైతులకు తీవ్ర దుఃఖాన్ని మిగిలించిందని,ఈ వడగండ్ల వర్షం వల్ల వేల ఎకరాల మొక్కజొన్న గాలివానకు పూర్తిగా పడిపోయి దెబ్బ తినడమే కాకుండా రాళ్ల వర్షంతో వరి పొలాల్లో వరి గొలుసులకు ఒక్క వరి గింజ కూడా లేకుండా రాలిపోవడం జరిగింది. పెట్టుబడి పెట్టి వరి,మొక్కజొన్న సాగు చేస్తే పంట చేతికి అందే సమయానికి అకాల వర్షం వల్ల పూర్తిగా నష్టపోయి దిక్కుతోచని స్థితిలో రైతంగం ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. వెంటనే వ్యవసాయ అధికారులతో ప్రతి గ్రామ గ్రామాన సర్వే చేయించి ఈ వడగండ్ల వర్షం వాళ్ళ నష్టపోయిన రైతులకు మొక్కజొన్న,వరికి ప్రతి ఎకరాకు 50 వేల చొప్పున ప్రభుత్వం నష్టపోయిన ప్రతి రైతుకు నివేదికల ఆధారంగా తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వాన్ని తమరి ద్వారా డిమాండ్ చేస్తున్నాం. అలాగే ఎస్సారెస్పీ డి 83 మరియు డి 86 కెనాల్ ల క్రింద లక్షల ఎకరాలు పెద్దపల్లి అసెంబ్లీ పరిధిలో సాగు చేయడం జరుగుతుంది. ఇవాళ ఎస్సారెస్పీ జిల్లా అధికారులను సంప్రదించగా వారి గైడ్లైన్స్ ప్రకారం ఈ వచ్చే తడి ఒకటి మాత్రమే ఇస్తామని వారు చెప్పడం జరిగినదికాని ఒక తడి మాత్రమే ఇస్తే పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయే పరిస్థితి ఉంది కావున అదనంగా ఇంకొకసారి కూడా ఇవ్వాలని మేము తమరి ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్,టౌన్ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్,కావేటి రాజగోపాల్,తంగడ రాజేశ్వర్ రావు, వొల్లె తిరుపతి,ఎర్రోళ్ల శ్రీకాంత్,ముంజ రాజేంద్రప్రసాద్, సబ్బు మల్లయ్య,గాదాసి సతీష్, కుక్క అంజి మధు,శివయ్య, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గంజాయి నియంత్రణపై పటిష్టమైన నిఘా

**● చట్టబద్ధంగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు వస్తుంది: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**





అక్షర వేదం/రామగుండం కమిషనరేట్ (ప్రతినిధి) మార్చి 25:రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం కమిషనరేట్ లో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై అధికారులను తెలుసుకున్నారు. కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారం, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది. సిపి మాట్లాడుతూ ... ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పని చేసినప్పుడు తప్పుక గుర్తింపు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి, ఎస్సి, ఎస్టి కేసులలో న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరపాలి. అధికారులకు, సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల సమాచారం పై అవగాహనా ఉండాలి. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వ్యవస్థ ను, సిసి కెమెరాలు, ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తే ముందస్తు సమాచారం తెలుస్తుందని, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు.ప్రతి రోజు రెండు గంటలు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు కేటాయించాలి, రెండు గంటలు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు, బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్ళాలి. అప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం లభిస్తుంది అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి. కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఏలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలి. పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రవాణా చేసే వారిని గుర్తించాలి కేసులు నమోదు చేయాలి, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసులలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



అక్షర వేదం/మంచిర్యాల: మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంపూర్ డివిజన్లో ఖాళీగా ఉన్న సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా డిమాండ్ చేశారు. మంగళవారం ఏరియా లోని ఆర్కే 5 గనిని సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ డివిజన్లో ఖాళీగా ఉన్న సింగరేణి కార్మికుల సర్ఫేస్, జనరల్ మజ్దూర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు . గత సంవత్సరం యాజమాన్యం 108 సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టులను భర్తీ చేశారని అందులో కొంతమంది కార్మికులు బేసిక్ తగ్గిందని, పాత కేటగిరీలలోకి వెళ్లారని దాంట్లో ఖాళీలు ఏర్పడ్డాయని అన్నారు . ఈ సంవత్సరం ఖాళీలను కూడా వెంటనే భర్తీ చేయాలని కోరారు . ఇటీవల యాజమాన్యం శ్రీరాంపూర్ ఓసి లో డిప్యూటేషన్ కొరకు 30 మంది కార్మికులను తీసుకుంటామని ప్రకటించారని, డిప్యూటేషన్ ఇవ్వద్దని అన్నారు. ఉన్న ఖాళీలను సీనియార్టీ ప్రకారం ఇవ్వాలన్నారు. డిప్యూటేషన్ ఇవ్వడం ద్వారా అవకతవకలు జరిగే అవకాశం ఉన్నదని, కాబట్టి డివిజన్లో ఉన్న సర్ఫేస్ జనరల్ మజ్దూర్ ఖాళీలను సీనియార్టీ ప్రకారం నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోతుకూరి కొమురయ్య, జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు ప్రసాద్ రెడ్డి, గొల్లపల్లి రామచందర్, ఫిట్ కార్యదర్శి గుడిగంటి నరసింగా రావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి ఆఫ్రోజ్ ఖాన్, ట్రేడ్స్ మేన్స్ నాయకులు సురేష్, సత్తిరెడ్డి, జిపి రావు, భోగమధునయ్య, శ్రీకాంత్ జడల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా గత కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎండగట్టిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం



అక్షర వేదం/గంగాధర, మార్చి 25: కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండలం కెసిఆర్ హయంలో నిర్వీర్యమైన విద్యావ్యవస్థను తిరిగే గాడిలో పెట్టడానికి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. కులం,మతం,ఆర్థిక సంబంధం లేకుండా ప్రతి విద్యార్థికి విధమైన విద్యను అందజేయడానికి ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించాలని నిర్ణయిం చడం చారిత్రక నిర్ణయం. విద్య ద్వారానే జీవితానికి సార్ధకత ఏర్పడుతుందన్న అంబేద్కర్ ఆలోచన విధానం మేరకు డబ్బులు ఉన్న పిల్లలకే ఐఐటీ,నీట్ అనే విధానం పోవాలనే గొప్ప ఆలోచనతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభిస్తుంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజనం బిల్లులను ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో నీళ్ల చారు అన్నం తినవలసి వచ్చింది. విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందించడానికి డైట్ చార్జీలను 200 శాతం పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది.

# జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోమళ్ళ మహేష్



అక్షర వేదం/గోదావరిఖని: మార్చి 25: భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీని మంగళవారం జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి ప్రకటించారు. గోదావరిఖనికి చెందిన సీనియర్ నాయకులు కోమల్ల మహేష్ కుమార్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ లో తన ప్రస్థానం ప్రారంభించి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో కళాశాల కార్యదర్శిగా, గోదావరిఖని పట్టణ కార్యదర్శిగా, గోదావరిఖని, మంథని భాగ్ ప్రముఖ్ గా, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థి శక్తి ఇంచార్జ్ గా మహేష్ పనిచేశారు. తెలంగాణ ఉద్యమం లో భాగంగా ఏబీవీపీ పిలుపు మేరకు డిసెంబర్ 9,2009 నాడు అసెంబ్లీ ముట్టడి లో పోలీసుల కళ్ళు గప్పి అసెంబ్లీ గేట్ వరకు వెళ్లి నిరసన తెలిపారు. భారతీయ జనతా పార్టీలో చేరి భారతీయ జనతా యువ మోర్చా ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శి గా, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం, వరంగల్, మంచిర్యాల జిల్లాల ఇంచార్జ్ గా పనిచేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోమళ్ల మహేష్ కుమార్ ను ప్రకటించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి స్థానిక నాయకులకు మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# దళితుల అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక నిధులు ప్రకటించాలి..

**- చారిత్రాత్మక ప్రదేశాలకు కేంద్ర నిధులు కేటాయించాలి:పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



అక్షర వేదం/పెద్దపల్లి: దేశంలోని చారిత్రాత్మకంగా అణచివేయబడిన, వ్యవస్థాపితంగా బహిష్కరించబడిన దళితుల గళంగా సోమవారం ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్‌లో గంభీరంగా మాట్లాడారు. "సబ్‌కా వికాస్"అని చెప్పిన ప్రభుత్వం, దళితుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించామన్న హామీ ఇచ్చినప్పటికీ, అసలు ఈ బడ్జెట్‌లో ఆ నిధులు ఎక్కడ ఉన్నాయి అని ప్రశ్నించారు. దళితుల అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోంది,మా హక్కైన వాటా ఎందుకు అందడం లేదుభారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం ప్రభుత్వం దళితుల విద్యా, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించాలి, సామాజిక అన్యాయాల నుండి రక్షించాలి కానీ ఈ బడ్జెట్‌లో సంక్షేమ నిధుల కేటాయింపు కేవలం ?1,65,000 కోట్లు ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం 3.25% మాత్రమే కానీ దళితులు దేశ జనాభాలో 16% ఉన్నారు. మాకు తగిన వాటా ఎందుకు ఇవ్వడం లేదు?ఎంపీ గడ్డం వంశీకృష్ణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు దళిత వ్యాపారులకు ప్రత్యేక పన్ను రాయితీలు, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు, సాంకేతిక అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలనీ డిమాండ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో దళిత సమాజానికి ప్రత్యేకంగా దృష్టి సారించాలి.ఎస్సీ కాలనీల అభివృద్ధి, గృహ నిర్మాణం మెరుగుపరచాలి.తెలంగాణ దేశ జీడీపీ లో 36% కంటే ఎక్కువ వాటా ఇస్తుంటే, కేవలం 15% నిధులు మాత్రమే తిరిగి రావడం అన్యాయం అని ఎంపీ కేంద్రాన్ని నిలదీశారు.**ప్రధాన డిమాండ్లు:** బీజేపీ కుంభ మేళా కి రైళ్లు కేటాయించినట్లుగా పెద్దపల్లి నుండి తిరుపతి,శబరిమలై కి ప్రయాణికులకు ప్రత్యేక రైలు కనెక్షన్లు కల్పించాలి,పెద్దపల్లిలో బీపీవో కేంద్రం ఏర్పాటు చేయాలి, చెన్నూరులో టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయాలి,ఎన్‌టీపీసీ, సింగరేణి విస్తరణతో కొత్త ఉద్యోగాలు కల్పించాలి, ధర్మపురి, రామగిరి దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి, దళితుల కోసం కోల్డ్ స్టోరేజ్, గిడ్డంగి సదుపాయాలు అందించాలి,పెద్దపల్లి ,మంచిర్యాల లలో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలన్నారు.తెలంగాణకు, ముఖ్యంగా పెద్దపల్లికి తగిన నిధుల కేటాయింపులు జరగాలని ఎంపి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దళితులకు న్యాయం, సమగ్ర అభివృద్ధి జరగాలి. ఇది నిజమైన వికాస్ కావాలని ఆయన స్పష్టం చేశారు.

# నేడు 'డయల్ యువర్ డిపో మేనేజర్"

అక్షర వేదం/పరకాల, మార్చి 25: పరకాల డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేయునది ఏమని అనగా నేడు (బుధవారం) మ.03.00 గం. ల నుండి 04.00 గం. ల వరకు "డయల్ యువర్ డిపో మేనేజర్" కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు, కావున ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు సెల్: 9666919190 కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధి తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు అందచేసి సహకరించగలరని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# క్రేజీ ఫొటోలను షేర్ చేసిన షాలిని

షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో షాలినికి విశేష గుర్తింపు లభించింది. తెలుగు మాట్లాడడం రానప్పటికీ, ఈ చిత్రంలో తన పాత్రకు ఆమె స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది. అర్జున్ రెడ్డి తర్వాత షాలిని తెలుగులో మహానటి, 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ఆమె తమిళ సినిమా 100% కాదల్ లో కూడా కనిపించింది. హిందీలో జయేష్‌భాయ్ జోర్దార్, మహారాజ్ చిత్రాలతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మహారాజ్ చిత్రంలో ఆమె నటన, ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే షాలిని. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



# పండండి మగబిడ్డకు జన్మనిచ్చిన అమీజాక్సన్



బాలీవుడ్ నటి అమీ జాక్సన్ మరోసారి తల్లైంది. పండండి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అమీ జాక్సన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. బాబుకు ఆస్కార్ అలెగ్జాండర్ వెస్ట్‌విక్ అని పేరు పెట్టినట్లు తెలిపింది. ఈ మేరకు భర్త, బిడ్డతో దిగిన ఫొటోను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, అభిమానులు అమీ జాక్సన్ జంటకు కంగ్రాట్స్ చెబుతూ పోస్టులు పెడుతన్నారు. కాగా, అమీ జాక్సన్ సినిమాల్లోకి వచ్చే ముందు మోడల్‌గా రాణించింది. 2010లో తమిళంలో 'మద్రాస్‌పట్టణం' మూవీతో చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో ప్రతీక్ బబ్బర్ సరసన 'ఏక్ దీవానా థా'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. 2014లో తెలుగులో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటించిన 'ఎవడు' చిత్రంలో నటించింది. ఆ తర్వాత 2018లో సూపర్‌స్టార్ రజనీకాంత్ రోబో 2. చిత్రంతో మరింత గుర్తింపు తెచ్చుకుంది. అలాగే చియాన్ విక్రమ్ 'ఐ'మూవీలోనూ మెరిసింది. ప్రస్తుతం అమ్మడు తెలుగు సినిమాలకు దూరమైంది. గతేడాది ఆగస్టులో తన ప్రియుడు, హాలీవుడ్ నటుడు ఎడ్ విస్ట్‌విక్‌ను రెండో వివాహం చేసుకుంది. దక్షిణ ఇటలీలోని 16వ శతాబ్ధం నాటి కాస్టెల్లో రోకో కోటలో ఆమె ఎడ్ వెస్ట్‌విక్‌ను మనువాడింది. అమీజాక్సన్ గతంలో జార్జ్ పనయోట్టు అనే బిజినెస్‌మెన్‌తో ప్రయాణం నడిపి.. 2019లో ఎంగేజ్‌మెంట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత పెళ్లి కాకుండానే ఓ బిడ్డకు జన్మనించింది. వీరి ప్రేమ ఎక్కువ కాలం నిలువలేదు. చివరకు 2022లో పనయోట్టుతో తనబంధం ముగిసిందని ప్రకటించింది. అప్పటి నుంచి కుమారుడు ఆండ్రెస్‌తో ఒంటరిగానే ఉంటూ వచ్చింది. ఆ తర్వాత అమీ జాక్సన్ హాలీవుడ్ స్టార్ వెస్ట్‌విక్‌తో ప్రేమలో పడింది.

# నితిన్ సినిమాలో డేవిడ్‌వార్నర్





## వార్నర్‌కు తెలుగు క్లాసులు చెప్పిన శ్రీలీల

ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు క్లాసులు తీసుకున్నారు నటులు నితిన్, శ్రీలీల. వీరిద్దరు జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'రాబిన్‌హుడ్'. ఈ సినిమాకు వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మువీ మేకర్స్ నిర్మిస్తుంది. వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్, డేవిడ్ వార్నర్, తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ వేడుకను ఇటీవల హైదారాబాద్‌లో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు క్రికెటర్ డేవిడ్ వార్నర్ ముఖ్య అతిథిగా వచ్చి సినిమా విజయవంతం కావాలని కోరుకోవడంతో పాటు తెలుగులో మాట్లాడి అందరిని అలరించారు. అయితే డేవిడ్ తెలుగులో మాట్లాడటానికి నితిన్, శ్రీలీల ఏ విధంగా సాయం చేశారో చూపిస్తూ.. ఒక ఫన్నీ వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. తెలుగు నేర్చుకుంటున్న డేవిడ్ వీడియోను మీరు చూసేయండి.



# పవన్‌కళ్యాణ్ గురువు హుస్సేనీ మృతి

● పవన్‌కళ్యాణ్‌తోపాటు పలువురి సంతాపం

ప్రముఖ కోలీవుడ్ నటుడు, పవన్ కళ్యాణ్ గురువు షిహాన్ హుస్సేనీ(60) కన్నుమూశారు. కొన్నిరోజులుగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అతని మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవన్‌కల్యాణ్ కూడా ఆయన మృతి పట్ల సంతాపం తెలిపాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ప్రముఖ మార్షల్ ఆర్ట్స్, ఆర్చరీ శిక్షకులు షిహాన్ హుస్సైనీ గారు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యాను. నేను ఆయన వద్ద కరాటే శిక్షణ పొందాను. మార్షల్ ఆర్ట్స్ గురు హుస్సైనీ అనారోగ్యంతో బాధపడుతున్నారని నాలుగు రోజుల కిందటే తెలిసింది. వారి ఆరోగ్యం గురించి చెన్నైలోని నా మిత్రుల ద్వారా వాకబు చేసి, విదేశాలకు పంపించి మెరుగైన వైద్యం చేయించాల్సి ఉంటే అందుకు తగిన ఏర్పాట్లు చేస్తానని తెలిపాను. అలాగే ఈనెల 29వ తేదీన చెన్నై వెళ్ళి హుస్సైనీ గారిని పరామర్శించాలని నిర్ణయించుకొన్నాను. ఇంతలో దుర్వార్త వినాల్సి రావడం అత్యంత బాధాకరం. హుస్సైనీ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. చెన్నైలో హుస్సైనీ కరాటేను చాలా కఠినమైన నియమ నిబంధనలతో నేర్పేవారు. ఆయన చెప్పినవి కచ్చితంగా పాటించేవాడిని, తొలుత ఆయన కరాటే నేర్పేందుకు ఒప్పుకోలేదు. ప్రస్తుతం శిక్షణ ఇవ్వడం లేదు, కుదరదు అన్నారు. ఎంతో బతిమాలితే ఒప్పుకొన్నారు. తెల్లవారుజామునే వెళ్ళి సాయంత్రం వరకూ ఆయన దగ్గర ఉంటూ కరాటేలో బ్లాక్ బెల్ట్ శిక్షణ పొందాను. తమ్ముడు చిత్రంలో కథానాయక పాత్ర కిక్ బాక్సింగ్ నేర్చుకొనేందుకు కఠోర సాదన చేసే సన్నివేశాలకు నాటి నా శిక్షణ అనుభవాలు దోహదం చేశాయి. హుస్సైనీ గారి శిక్షణలో సుమారు మూడు వేల మంది బ్లాక్ బెల్ట్ స్థాయికి చేరారు. హుస్సైనీ గారు తమిళనాడులో ఆర్చరీ క్రీడకు ప్రాచుర్యం కల్పించేందుకు కృషి చేశారు. హుస్సైనీ గారి కుటుంబానికి నా ప్రగాడ సానుభూతి తెలియచేస్తున్నాను. అంటూ పవన్ రాసుకోచ్చాడు.

# మత్తు కళ్లలో మతిపోగొడుతున్న శ్రీయరెడ్డి

శ్రియ రెడ్డి.. టెలివిజన్ ప్రెజెంటర్, వీడియో జాకీ గా చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ అమ్మడు ఎక్కవగా తమిళం, తెలుగు సినిమాల్లో నటించింది. అంతే కాదు మాజీ భారత టెస్ట్ క్రికెటర్ భరత్ రెడ్డి కుమార్తె ఆమె . శ్రియ తన నటనా జీవితాన్ని ప్రారంభించే వీడియో జాకీగా పనిచేసింది. ఈ బ్యూటీ 2002లో "సమురాయ్" అనే తమిళ చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగు, మలయాళ చిత్రాల్లో సుమారు డజను సినిమాల్లో నటించింది. "బ్లాక్" , "తిమిరు", "కంచివరం", "సలార్: పార్ట్ 1 సీజ్‌ఫైర్" లాంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక తెలుగులో ఈ భామ మొ దటి చిత్రం "అప్పుడప్పుడు". ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆతర్వాత "బ్లాక్" చిత్రంలో మమ్ముట్టితో కలిసి నటించడం ద్వారా మలయాళంలో మంచి గుర్తింపు పొందింది. శ్రియ 2008లో నటుడు మరియు నిర్మాత విక్రమ్ కృష్ణను వివాహం చేసుకుంది. విక్రమ్ కృష్ణ ప్రముఖ నిర్మాత రెడ్డి కుమారుడు. అలాగే నటుడు విశాల్ కృష్ణ సోదరుడు. వివాహం తర్వాత ఆమె తన భర్తతో కలిసి సినిమా నిర్మాణంలోకి కూడా అడుగుపెట్టింది. ఇటీవల "సలార్" చిత్రంలో రాధా రామ పాత్రలో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆమె తదుపరి పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో కూడా కనిపించనుంది. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ బ్యూటీ.



# ఆ హీరోతో నటించడం ఎంతో అదృష్టం : మాళవిక





తమిళంలో అగ్ర హీరోల సరసన నటించి ప్రతిభావంతురాలైన నటిగా పేరు తెచ్చుకుంది మాళవిక మోహనన్. ఈ భామ తెలుగులో ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటిం గ్ సందర్భంగా ప్రభాస్ మంచితనం, సహృదయతకు తాను ఫిదా అయిపోయా నని, ముఖ్యంగా ఆయన ఇంటి నుంచి తీసుకొచ్చే ఫుడ్ అద్భుతమని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌ను పొగడ్తల్లో ముంచెత్తిందీ భామ. తాజాగా మరోసారి ప్రభాస్ గురించి మాట్లాడింది. ప్రభాస్ వంటి గ్రేట్ పర్సన్‌తో నటించడం తన అదృష్టమని, తన కెరీర్‌లోనే మైలురాయిలా నిలిచే చిత్రమవుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. 'నిజంగా ఈ సినిమా ఛాన్స్ రావ డం లక్కీగా ఫీలవుతున్నా. షూటింగ్ అంతా సరదాగా సాగిపోతున్నది. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుంది? ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటా' అని ఆనందం వ్యక్తం చేసింది మాళవిక మోహనన్. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన 'రాజా సాబ్' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.